# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు 8




బహుదూర్‌పల్లి చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్లు..



బాబాఖాన్ లేక్ఐడి నెం.2856 చెరువు నాలాపై ప్రైమార్క్ ఎ-బ్లాక్ దీనిపైనే.. ఫైల్‌ఫోటో..

## ఆ నాలుగు శాఖలకు...

# ప్రైమార్క్ దిమ్మతిరిగే ట్విస్ట్

### డామిట్ కథ అడ్డం తిరిగింది..! అధికారుల కు ప్రైమార్క్ షోకాజ్ నోటీసులు..!

- కరెప్షన్ అధికారుల నిర్వాకం..! సిఫార్సులకే ప్రాధాన్యత..! నాలాపై ప్రైమార్క్ ఎ-బ్లాక్..
- బ్యాంకు లోన్‌ల నెపంతో.. ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ను కాపాడే దిశగా పావులు..?
- హైకోర్టు గడువు ఆరు నెలలు ముగిసిందని హైడ్రా అత్యవసర సమావేశం..!
- నాలా డైవర్షన్‌లో 'హైడ్రా'మా..! 15 రోజుల గడువు విధించిన హైడ్రా కమిషనర్..?
- నాలా మళ్ళింపుకి అయ్యే ఖర్చు అంచనా వేసి, ప్రైమార్క్‌కి నోటీసులు జారీ..
- జారీచేసిన నోటీసులతో హైకోర్టును ఆశ్రయించి వక్రబుద్ధి ప్రైమార్క్..
- కళ్ళెదుటే నాలా కబ్జా సాక్షాత్కరిస్తున్నా..! చర్చలు, సమావేశాలతో కాలయాపన..!

మాధవ్ పత్తి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 21:

మేం అధికారులం..! మేం ఏం చెబితే అదే చట్టం..! తెలంగాణలో సిస్టమ్ శిధిలావస్థకు చేరుకుంది..? ప్రశ్నించే తత్వం మూగ బోయింది..? అధికారుల్లో జవాబుదారీతనం కనుమరుగైంది.. ఒక చెరువు నాలా కబ్జా వ్యవహారంలో సర్వేయర్ చేతివాటం..! ఆ గ్రామస్తులకు శాపంగా తయారైంది.. దుండిగల్ మండలంలో సర్వేయర్ శ్రీనివాస్‌చారి, అప్పటి తహశీల్దార్ కలిసి (2019లో) తప్పుడు స్కెచ్‌ప్లాన్ జారీతో హెచ్ఎండిఏ అనుమతులు లభించాయి.. ఒక తప్పు పది తప్పులను ప్రేరేపిస్తుందని, ప్రైమార్క్ నాలా కబ్జాతో నిరూపితమైంది.. సర్వేయర్ చేసిన తప్పును సక్రమం చేసేందుకు, మిగతా నాలుగు శాఖల అధికారులు తప్పుమీద తప్పు చేస్తూనే ఉన్నారు.. లాభాన్ని అర్జించకుండా సాధ్యం కాదుకూడా..! అదే ఇప్పుడు అధికారులకు రివర్స్ అయింది.. అధికార యంత్రాంగం సూచనలతోనే జరిగిందో..! లేక ప్రైమార్క్ నిర్మాణ సంస్థ అతితెలివి ప్రదర్శించిందో..! తెలియదు కానీ..! అధికారులు తమకుతామే ఉచ్చు బిగించుకున్నామని లోలోపల ఆందోళన చెందుతున్నట్టు స్పష్టమవుతుంది.. ప్రైమార్క్ నిర్మాణ సంస్థ, తన పబ్బం గడుపు కోవడానికి "నయానో బయానో" అధికారులను ప్రలోభాలకు పెట్టి.. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందిన వెంటనే ప్రైమార్క్ యాజమాన్యం తన నిజస్వరూపాన్ని బయటపెట్టింది.. బహుదూర్‌పల్లి నాలా కబ్జా వ్యవహారంలో అధికారులకు ట్విస్ట్ ఇచ్చిన ప్రైమార్క్..

-2లో

- ప్రైమార్క్ నిర్వహకులు, అధికారులు, బాధితులతో, హైడ్రా కమిషనర్ సమావేశం..
- ప్రైమార్క్ హైరైజ్ టవర్ కింద, చెరువు నాలా ఉన్నట్టు,డీఈఈ, ఏఈఈ స్పష్టత..
- డైవర్షన్‌కి అయ్యే, ఖర్చు ప్రైమార్క్ భరిస్తే..! ఆక్రమణలోని ఎ-బ్లాక్‌పై చర్యలు లేనట్టేనా..?
- ఇకపై ప్రతి నాలా కబ్జాలోనూ ఇదే ధోరణి అవలంభిస్తే..! బెంగుళూరు పరిస్థితి తప్పదు..
- చర్యల సంగతి పక్కనపెట్టి.. నాలా మళ్ళింపుకే ప్రాధాన్యతలో మతలబ్ ఏంటి..?
- 17 గుంటల నాలా స్థలం కబ్జాచేసిన ప్రైమార్క్‌పై అంత ప్రేమెందుకో..?
- ఇంతకీ ప్రైమార్క్ ఎ-బ్లాక్ తొలగిస్తారా..? నాలా డైవర్షన్‌తోనే సరిపెడతారా..?
- రూ.50-60 కోట్లు విలువైన టవర్‌ను దక్కించుకునేందుకు, దక్షిణ సమర్పయామి.?



- బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్ఐడి నెం.2856 చెరువు నాలాపై ప్రైమార్క్..
- సంబంధిత అధికారులూ విధుల్లోనే ఉన్నా..! చర్యలకు ముడుపులు అడ్డొస్తున్నాయా..?
- ముడుపులు అంటే అధికారులకు కోపం.!నాలా స్థలాన్ని కట్టబెడితే ఊరుకోవాలా..?

## పరికి చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి..

కాంగ్రెస్ నేత కొలను హన్మంత్‌రెడ్డి హైడ్రా కమిషనర్‌కి విజ్ఞప్తి..



- భూదేవీహిల్స్‌లో పర్యటనలో భాగంగా పరికి చెరువు కబ్జాల పరిశీలన..
- చెరువు కబ్జాలతో కుంచించుకు పోతున్న పరికి చెరువుపై స్పందించిన కాంగ్రెస్ నేత..
- చెరువు ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేయాలని హైడ్రాను కోరిన కాంగ్రెస్ నేత..

-3 లో


## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది: కేటీఆర్

హైదరాబాద్ పెన్ పవర్: సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజల ప్రాణాలంటే లెక్కలేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో బస్తీ దవాఖానాలను భారత రాష్ట్ర సమితి పరిశీలించింది. ఇందులో భాగంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బంజారాహిల్స్ గురుబ్రహ్మ నగర్‌లోని బస్తీ దవాఖానాకు వెళ్లారు. వైద్యురాలితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.


-4 లో




# ఆ నాలుగు శాఖలకు.. ప్రైమార్క్ దిమ్మతిరిగే ట్విస్ట్..




2019లో దుండిగల్ రెవెన్యూ సర్వేయర్ జారీచేసిన తప్పుడు స్కెచ్‌ప్లాన్.. ఫైల్‌కాపి..




అదే దుండిగల్ సర్వేయర్ 2023లో నాలా రీసర్వేలో నాలా ఉన్నట్టు స్కెచ్‌ప్లాన్..


[ 3183 ]
(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)
THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
FRIDAY, THE TWENTY SIXTH DAY OF SEPTEMBER TWO THOUSAND AND TWENTY FIVE
:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE B.VIJAYSEN REDDY
WRIT PETITION NO: 29810 OF 2025

2025 సెప్టెంబర్ 26న ప్రైమార్క్ యాజమాన్యానికి అనుకూలంగా హైకోర్టు ఆర్డర్..



2025 మార్చి 13న హైకోర్టు ఆదేశం మేరకు, ప్రైమార్క్ కబ్జాను సందర్శించిన, హైడ్రా కమిషనర్.. ఫైల్‌ఫోటో..

**చెరువు నాలాపై నిర్మించిన (2000 గజాల స్థలం) కబ్జాతో రూ.50-60 కోట్లు విలువైన 88 ఫ్లాట్‌లు గల హైరైజ్ టవర్‌ను, కాపాడేందుకే, ఆ 4 శాఖల అధికారులు ఉత్సుకత ప్రదర్శించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. 6 నెలల వ్యవధిలో సమస్య పరిష్కరించాలని హైకోర్టు హైడ్రాను ఆదేశించింది.. హాస్యాస్పద విషయం ఏమిటంటే..! కేసు విచారణ హైడ్రాకు అప్పగించి, హైడ్రా కమిషనర్ విజిట్ చేసిన 6 రోజులకే (2025 మార్చి 13న విజిట్- మార్చి 19న 'ఓసీ) "అక్రమార్కులకు (ప్రైమార్క్‌కి) హెచ్ఎండిఏ "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీ చేయడం గమనార్హం.. మరోవైపు కోర్టు విధించిన గడువు దగ్గర పడుతుండటంతో..! హైడ్రా కమిషనర్ గత నెల అక్టోబర్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.. నాలా డైవర్షన్‌కి అయ్యే వ్యవయాన్ని అంచనా వేయమని, సంబంధిత అధికారులకు 15 రోజుల వ్యవధితో ఆదేశించడం విశేషం.. ఈ ఆరు నెలల్లో చేయలేనిది, ఈ పదిహేను రోజుల్లో పరిష్కారం అవుతుందా..? పరిష్కారం సంగతేమో కానీ..! నాలా డైవర్షన్ వ్యయం నోటీసు పుచ్చుకున్న, ప్రైమార్క్ యాజమాన్యం, హైకోర్టు నుంచి 'స్టే' ఆర్డర్‌తో అందరికీ నోటీసులు జారీ చేశారు.. ఏదిఏమైనప్పటికీ "సహజ సిద్ధమైన వనరులు" కబ్జాకు గురవుతుంటే..! పలుకుబడి ఉన్నోళ్ళ పంచన చేరి చర్యలు విస్మరించారు..! నాలా డైవర్షన్ ప్రక్రియకు సూచించిన "వ్యయంపై" ఒత్తిడిని నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాలతో, అధికార యంత్రాంగం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి..**

## హైడ్రా అంటే లెక్కలేదా..! హైకోర్టు ఆదేశాలు అనుసరించరు..!


తెలంగాణ హైకోర్టు ఇచ్చిన గడువు ముగియడంతో..! నెల ఆలస్యం అయినప్పటికీ, గత నెల (2025 సెప్టెంబర్)లో హైడ్రా కమిషనర్ రంగనాథ్, సంబంధిత శాఖల అధికారులు, బాధితులతో అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేశారు.. కబ్జా చేసిన నాలా స్థలం సంగతి ఏమో కానీ..! వరద నీరు మళ్ళింపు ప్రక్రియకు వ్యయాన్ని అంచనావేసి, ఆ ఖర్చును ప్రైమార్క్ భరించాలని, ఇది హైకోర్టు ఆదేశాలుగా సమావేశంలో హైడ్రా కమిషనర్ పేర్కొన్నారు.. గత నెల( 2025 సెప్టెంబర్ 22న) ప్రైమార్క్‌కి జారీచేసిన లేఖలో నాలా డైవర్షన్‌కి అంచనా వ్యయం రూ. 26.10 కోట్లు భరించాలని నోటీసులో పేర్కొనడంతో, ప్రైమార్క్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించి 20 మందికి షోకాజ్ నోటీసులు జారీచేశారు.. అందులో "ఎ-బ్లాక్" నిర్మాణం నాలా మీద ఉందని నోటీసులో పసూచించారు.. 22.09.2025 తేదీన జారీ చేసిన నోటీసు (Letter No. EU/Primark/135/2025-26) ను తాత్కాలికంగా నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది.. ప్రస్తుతం ఆ నోటీసు అమలులో ఉండదని.. కేసును ఈనెల 31 అక్టోబర్ 202కు వాయిదా ఉందని పేర్కొన్నారు..

- మొదటి పేజి తరువాయి

అన్నం పెట్టినోళ్ళకే సున్నం పెట్టడం..! డామిట్ కథ అడ్డం తిరిగింది..! అనే కొన్ని సామెతలు వినే ఉంటారు.. ఈ నానుడికి ప్రైమార్క్ నిర్మాణ సంస్థ నిర్వాకం అద్దం పట్టింది.. మరోవైపు నాలుగు శాఖల అధికారులకు దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చింది.. నిజానికి తప్పుడు అధికారులకు ఇలాంటిది జరగాల్సిందే.. మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహుదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల నిర్మాణానికి 2019లో అమ్ముడు పోయిన దుండిగల్ మండల సర్వేయర్ తప్పుడు స్కెచ్‌ప్లాన్‌తో సులభంగా హెచ్ఎండిఏ పర్మిషన్ లభించింది.. ఆతర్వాత మున్సిపల్, ఇరిగేషన్, అధికారులు కూడా,అడ్డు చెప్పలేక, ప్రైమార్క్ ముడుపులు స్వీకరించక తప్పలేదేమో..!ఈ నాలుగు శాఖల సహకారంతో బాబాఖాన్ లేక్ఐడి నెం.2856 చెరువు నాలాను 17 గుంటలు (2000 గజాలు) కబ్జాచేసిన ప్రైమార్క్ యాజమాన్యం, సంబంధిత శాఖలతో పాటు, బాధితులకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు మొత్తం 20 మందికి ఏకంగా హైకోర్టు నుండి షోకాజ్ నోటీసులు పంపించడం విశేషం.. ప్రైమార్క్ యాజమాన్యం అసలు నోటీసులు పంపించడానికి కారణం ఏంటి..? అధికారుల నిర్లక్ష్యమా..? లేక ప్రైమార్క్ అక్రమార్కులు అతితెలివి ప్రదర్శిస్తున్నారా చూద్దాం..


## పరిష్కారం చూపమని హైడ్రాకు అప్పగించిన హైకోర్టు..

బహుదూర్‌పల్లి శ్రీరామ అయోధ్య విల్లా వాసులను ముంపు భారి నుండి కాపాడాలని బాధితులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.. దాదాపు ఏడాదిన్నర తర్వాత.. విల్లాల ప్రజలకు వరద ముంపు భారీ నుండి కాపాడేందుకు, తక్షణ చర్యల్లో భాగంగా, 2025 ఫిబ్రవరి 5న సమస్య పరిష్కరించాలని, తెలంగాణ హైకోర్టు (జస్టిస్ కె.లక్ష్మణ్) హైడ్రా కమిషనర్‌ను ఆదేశించింది.. అందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రైమార్క్ యాజమాన్యం భరించాలని, నాలుగు వారాల్లో,ఇరువురితో (బాధితులు- ప్రైమార్క్) పాటు నాలుగు శాఖల అధికారులతో సమావేశమై, 6 నెలల్లో సమస్య పరిష్కరించాలని హైకోర్టు ఆర్డర్‌లో పేర్కొంది..


OFFICE OF THE HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
OCCUPANCY CERTIFICATE

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | Site Area (m2) | As per Documents | As per submitted Plan | Road Widening Area | Net Area |
| | | 20,278.31 | 19,785.97 | 492.34 | 19,785.97 |
| D | BUILDING WISE DATA | | | | |
| Building Name | Building Name Club | | | | |
| 4 | No. of Floors | Cellar | Stilt | Ground | Upper Floor |
| a | As per Sanctioned Plan | 1 Celler | 0 Stilt | 1 Ground Floor | 3 Upper Floor |
| b | As per Completed Building Plan | 1 Celler | 0 Stilt | 1 Ground Floor | 3 Upper Floor |

గత మార్చి 13న హైడ్రా కమిషనర్ విజిట్ అనంతరం.. మార్చి 19న హెచ్ఎండిఏ "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీ..


OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL- MALKAJGIRI DISTRICT


From,
The Municipal Commissioner,
Dundigal Municipality,
Medchal Malkajgiri District.

To,
The Managing Director
Prime mark developers
Mob No: 9951685678
Bhadurpally village,

Yours faithfully
Municipal Commissioner
Dundigal Municipality.

Copy submitted to:
1. The Additional Collector (LB), Medchal-Malkajgiri District for favor of kind information.
2. The HYDRA Commissioner for favor of information.
3. The Special Officer & Joint Director, O/o. CDMA, Hyd for favor of kind information.

నాలా డైవర్షన్ వ్యయాన్ని, ప్రైమార్క్‌కి అందజేసిన లేఖకి సంబంధించిలెటర్..


GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

Name of Work : Proposed Storm water Diversion Channels From Babakhan Cheruvu, Bahudurpally to Kattamysamma Kunta, Suraram and Culvert Near the Bahudrpally X Road to Kattamysamma Kunta, Suraram in Dundigal Municipal Corporation.

Cost of Estimate : 26.10 Crores

Prepared By:
M/s SRI SAI GANESH ASSOCIATES
202, Zion Residency, Opp: ISL St. No. 8,
Habsiguda, HYDERABAD-500007.

ఇరిగేషన్ శాఖ నుండి వ్యయాన్ని అంచనా వేసిన లేఖ..

- భూదేవీహిల్స్‌లో పర్యటనలో భాగంగా పరికి చెరువు కబ్జాల పరిశీలన..
- చెరువు కబ్జాలతో కుంచించుకు పోతున్న పరికి చెరువుపై స్పందించిన కాంగ్రెస్ నేత..
- చెరువు ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేయాలని హైడ్రాను కోరిన కాంగ్రెస్ నేత..



2007లో గాజులరామారం పరికి చెరువు..ఫైల్‌ఫోటో..

# పరికి చెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

## కాంగ్రెస్ నేత కొలను హన్మంత్‌రెడ్డి హైడ్రా కమిషనర్‌కి విజ్ఞప్తి..

కేవలం నీటిపారుదల శాఖ అధికారుల కనుసన్నల్లోనే చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువలు కనుమరుగు అవుతున్నాయి.. ఇందులో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కూడా, ఒకందుకు కారణంగా విమర్శలు లేకపోలేదు.. హైదరాబాద్ మహానగరంతో పాటు, శివారు ప్రాంత చారిత్రక చెరువులు నాలాల కబ్జాలో.. రూ. కోట్లు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.. ఏడాదికి ఏడాది చెరువుల విస్తీర్ణం మరింత కుంచించుకు పోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది.. చివరికి ఎంతో కొంత అధికారపార్టీ నేతలైనా..! చెరువుల కబ్జాలపై స్పందిస్తున్నారే కానీ.. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే విపక్షమే అయినప్పటికీ..! ఏనాడు ప్రభుత్వ భూముల కబ్జాలు..! చెరువులు, నాలాల ఆక్రమణలపై స్పందించిన దాఖలాలు లేవని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఎమ్మెల్యే స్వగ్రామం, నివాసానికి, అత్యంత సమీపంలో ఉన్న ఫాక్స్‌సాగర్ చెరువును, మూసీనదిని కలిపే ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాలు.. వెన్నెల గడ్డ ఎన్నాచెరువు, కబ్జాలు సాక్ష్యాలుగా చెప్పవచ్చు.. దాదాపు 18 ఏళ్ళుగా, కుంచించుకు పోతున్న, గాజులరామారం పరికి చెరువు కబ్జాలను, పట్టించుకోక పోయినా..! అధికార కాంగ్రెస్ పార్టీ నేత మంగళవారం పరికి చెరువును సందర్శించి, కబ్జాలపై చర్యలకు హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్‌కి విజ్ఞప్తి చేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 21:**

పరికె చెరువు కబ్జాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి విజ్ఞప్తి చేశారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని భూదేవి హిల్స్‌లో మంగళవారం పర్యటనలో భాగంగా.. పరికి చెరువు కబ్జాలకు గురవుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.. వెంటనే చెరువు ఆక్రమణలపై తక్షణ చర్యలు చేపట్టి కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని హైడ్రా అధికారులని కోరారు.. మరో బెంగుళూరుగా హైదరాబాద్ నగరం కాకుండా, ముందస్తు చర్యల్లో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి "ఆపరేషన్ హైడ్రాను" అమలు చేశారని, కాంగ్రెస్ సీనియర్ నేత, నియోజకవర్గం ఇంచార్జ్ కొలను హన్మంత్‌రెడ్డి అన్నారు.. పరికి చెరువు కబ్జాలపైతక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మరియు హైడ్రా కమిషనర్‌ను కోరారు.. అదేవిధంగా చెరువు చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని కోరారు.. ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, లక్ష్మ రెడ్డి, గోరె భాయ్, నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు..



భూదేవిహిల్స్ పర్యటనలో పరికి చెరువు పరిశీలించిన కాంగ్రెస్ నేత..



పరికి చెరువులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం.. పర్మిషన్ ఇచ్చినట్టు సమాచారం..



2007లో ఎఫ్‌టిఎల్ పిల్లర్ నెం.4 (సిక్కు బస్తీ సెప్టిక్ ట్యాంక్ పక్కనే ఉండేది) ఫైల్‌ఫోటో..



కాలనీ ప్రజలతో కొలను హన్మంత్‌రెడ్డి..

## ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లోనే.. జీహెచ్‌ఎంసి అనుమతులు..

స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, చెరువుల కబ్జాలపై చర్యలు తీసుకోక పోగా.. అధికార యంత్రాంగం, బడా నిర్మాణ సంస్థలకు బాసటగా నిలుస్తుంది.. పెన్ పవర్ వద్ద 2007 నాటి ఎఫ్‌టిఎల్ పిల్లర్‌ల ఆధారాలతో ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్‌ఎంసి, అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..! నేటి పెన్ పవర్ దినపత్రికలో ప్రచురితమైన గాజులరామారం పరికి చెరువును పరిశీలిస్తే తెలుస్తుంది.. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ఏమేరకు ఉందో స్పష్టమవుతుంది.. రూ. కోట్లు విలువచేసే చెరువును ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నార.. ఎఫ్‌టిఎల్ కోఆర్డీనేట్స్ తారుమారు చేసి, అక్రమార్కులకు "ఎన్‌వోసి" కూడా ఇస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.. మరోవైపు జీహెచ్‌ఎంసి సర్కిల్-26 పరిధిలోని గాజులరామారం పరికి చెరువులో, బహుళ అంతస్తుల నిర్మాణాలకు భారీ మొత్తంలో ముడుపులు తీసుకుని, వక్రమార్గంలో అక్రమ అనుమతులు జారీ చేస్తున్నట్టు సమాచారం..

# తెలంగాణలో కాంగ్రెస్‌కు షాక్..! అసంతృప్తితో ఖర్గే వ్యాఖ్యలు..!

హైదరాబాద్, పెన్ పవర్ అక్టోబర్ 21: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం అసంభవం" అంటూ ఖర్గే స్పష్టం చేసినట్టు విశ్వసనీయ సమాచారం..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఖర్గే, "రేవంత్‌కు అవకాశం ఇస్తే పార్టీని మొత్తం సర్వనాశనం చేశాడు" అంటూ విమర్శించినట్టు సమాచారం. అసంతృప్త ఎమ్మెల్యేల బృందం ఖర్గేను కలిసిన తర్వాత ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.పెన్ పవర్ వద్ద ఉన్న ప్రాథమిక వివరాల ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పనితీరు, గ్యారెంటీల అమలు విఫలం కావడం, మంత్రుల మధ్య కీచులాటలు, వాటాల పంపకాల లొల్లి కారణంగా ప్రజల్లో కాంగ్రెస్ ప్రతిష్ట తీవ్రంగా దెబ్బతిందని ఆయన పేర్కొన్నారు.

బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ సరిగా హ్యాండిల్ చేయకపోవడం వల్ల కాంగ్రెస్ రెండు వర్గాల మద్దతు కోల్పోయిందని ఖర్గే ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం.

"రేవంత్ పార్టీని కలుపుకోలేకపోయాడు, ఇతర పార్టీలతో సమన్వయం జరగలేదు. రాహుల్ గాంధీ పేరును అనవసరంగా లాగడం రాహుల్ ఇమేజ్‌కి కూడా నష్టం చేసింది" అని ఖర్గే వ్యాఖ్యానించినట్టు విశ్వాసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది.!



**కాంగ్రెస్‌లో అంతర్గత అసంతృప్తి ఉధృతం:**

బిసి రిజర్వేషన్ వ్యవహారంలో పార్టీకి భారీ నష్టం చేకూరిందని కార్గే నాయకులు వద్ద ప్రస్తావించారు తెలుస్తోంది

రేవంత్ పనితీరుపై ఖర్గే అసహనం వ్యక్తం చేశారని సమాచారం

రాహుల్ ఇమేజ్‌కి కూడా నష్టం జరిగిందని వ్యాఖ్యానించారని విశ్వసనీయ సమాచారం.!

ఈ సంచలన పరిణామాలతో తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయం మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి!

# శేరిలింగంపల్లి బస్తీ దవాఖాన పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం నాడు శేరిలింగంపల్లి బస్తీ దవాఖానను పరిశీలించారు. దవాఖానలో మందులు, పేషంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.తరువాత ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ప్రారంభించిన బస్తీ దవాఖానలు పేదల సుస్తీ నయం చేయడానికి ప్రారంభించారు. పేద ప్రజలకు బస్తీ దవాఖానలు చాలా ఉపయోగపడ్డాయి. నగరంలో 4500 బస్తీదవాఖానలు కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. గత ఆరు నెలలుగా బస్తీ దవాఖాన ఉద్యోగులకు జీతాలు ఇవ్వట్లేదు. రేవంత్ రెడ్డి ఏమో ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నాం అంటున్నారని అన్నారు.బి12 , హార్ట్ సంబంధిత లాంటి టెస్టులు,50 రకాల మందులు అందుబాటులో లేవు. కొడంగల్ లో 108 సరైన సమయంలో రాక గుండె పోటుతో వ్యక్తి చనిపోయాడు. కెసిఆర్




ప్రభుత్వంలో గర్భిణీ లు 80 శాతం డెలివారిలుఅయ్యేయి. కాంగ్రెస్ ప్రభుత్వం లో 20 మంది డెలివరీలు కావట్లేదు. అభివృద్ధి పక్కన పెట్టి మందు షాపుల టెండర్లపై దృష్టి పెట్టాడు. రేవంత్ కిట్ నిండటమే టార్గెట్ గా ప్రభుత్వం పనిచేస్తుంది. కెసిఆర్ ప్రారంభించిన టీమ్స్ఆసుపత్రులు ప్రారంభించారు. రెండు సంవత్సరాలుగా టీమ్స్ ఆసుపత్రులు నత్త నడక నడుస్తున్నాయి.

134 టెస్టులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. బస్తీ దవాఖానలు వైద్యులకు జీతాలకు సరైన సమయంలో ఇవ్వాలి. రేవంత్ రెడ్డి సర్కార్ కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిపించాలని అన్నారు.

## ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది

- మొదటి పేజీ తరువాయి

"ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది. హైదరాబాద్ నగరం చెత్తా చెదారంతో నిండిపోయింది. ఉచితంగా వైద్య పరీక్షలు అందించే టీ-డయాగ్నోస్టిక్స్‌ను పక్కన పెట్టేశారు. బస్తీ దవాఖానాల వైద్యులకు 4 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. మేం చేపట్టిన టిమ్స్ ఆస్పత్రులను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. త్వరలో టిమ్స్ ఆస్పత్రుల వద్ద ధర్నా చేస్తాం" అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేటీఆర్ విమర్శలు చేశారు."భారత రాష్ట్ర సమితి నుంచి గెలిచిన దానం ఏ పార్టీలో ఉన్నారో అందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్స్ జాబితాలో ఆయన పేరు చేర్చడం సిగ్గుచేటు. పార్టీ మారలేదంటూ స్పీకర్ వద్ద అబద్ధాలు చెబుతున్నారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ" అని విమర్శించారు.బస్తీ దవాఖానాల్లో కనీస వసతులు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అక్కడికి వెళ్లాలంటేనే పేదలు భయపడుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు భారీగా పేరుకుపోయాయని ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు.

## ఏఐ ఆధారిత వ్యవసాయ హబ్ ల ఏర్పాటులో సహకారం అందించండి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెస్ట్రన్ సిడ్నీ యూనివర్శిటీ (WSU)ని సందర్శించారు. ఈ సందర్భంగా WSU అధికారులు మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరంయూనివర్సిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు, అగ్రికల్చరల్ టెక్నాలజీ పరిశోధకులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ…ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ ఆధునీకరణకు WSUవాతావరణ నిరోధక పంటలు, ప్రెసిషన్ ఫార్మింగ్‌లో నైపుణ్యాలను ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పంచుకోండి. రైతులు, అగ్రి-ప్రొఫెషనల్స్ కు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నిక్‌లు, అగ్రి-టెక్ ఇన్నోవేషన్లలోశిక్షణ ఇచ్చే సంయుక్త కార్యక్రమాలు నిర్వహించండి. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలతో స్థిరమైన నీటి నిర్వహణ, భూమి ఆరోగ్య ప్రాజెక్టులపై సహకారం అందించండి. స్మార్ట్ నీటిపారుదల వ్యవస్థలు, AI ఆధారితవ్యవసాయ పరిష్కారాలను అభివృద్ధి చేసే ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు సహకరించండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యవసాయ విధానాలు, స్థిరమైన అభివృద్ధి వ్యూహాలపై పరిశోధన ఆధారిత సూచనలుఅందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. WSU సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు, పరిశోధకులు యూనివర్సిటీ ప్రత్యేకతలను తెలియజేస్తూ… 1989లో ఆస్ట్రేలియాలోని గ్రేటర్ వెస్ట్రన్ సిడ్నీలో స్థాపించబడిన వెస్ట్రన్ సిడ్నీ

విశ్వవిద్యాలయం (WSU) కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్స్, ఇన్నోవేషన్స్ పై దృష్టి సారించిన ప్రముఖ విద్యాసంస్థగా అభివృద్ధి చెందిందని చెప్పారు. పరిశ్రమతో అనుసంధానమైన కోర్సులకు ప్రసిద్ధి చెందిన WSU…ఆరోగ్య, విద్య, వ్యాపార, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రావీణ్యం సాధించింది. స్థిరమైన అభివృద్ధిపై ప్రభావం చూపడంలో ప్రపంచంలో నెం.1 స్థానంలో ఉంది (THE Impact Rankings 2023 ప్రకారం).ప్రపంచంలోని టాప్ 2% విశ్వవిద్యాలయాల్లో WSU స్థానం సంపాదించింది (QS World University Rankings 2023 ప్రకారం). 70కి పైగా దేశాల నుండి 49వేల మందికి పైగావిద్యార్థులు, 3వేల మందికి పైగా సిబ్బందితో ఆస్ట్రేలియాలోని అతిపెద్ద, వైవిధ్యమైన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలిచిందని చెప్పారు. భారతీయ విశ్వవిద్యాలయాలతో (ఉదాహరణకు %××%లు) స్టూడెంట్ ఎక్స్ఛేంజ్,సంయుక్త పరిశోధన, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తూ, భారతీయ పరిశ్రమలతో ఇన్నోవేషన్, వ్యాపార చొరవపై భాగస్వామ్యంవహిస్తున్నాం. WSU అనుబంధ హాక్స్‌బరీ ఇన్ స్టిట్యూట్ ఫర్ ద ఎన్విరాన్‌మెంట్.. భూమి ఆరోగ్యం, నీటి సామర్థ్యం, పర్యావరణ ప్రభావం తగ్గింపుపై దృష్టి సారించి స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై పరిశోధనల్లోముందంజలో ఉందని తెలిపారు. కృత్రిమ మేధస్సు (AI), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), డేటా విశ్లేషణలను ఉపయోగించి పంట దిగుబడులను పెంచడం, అనవసర వ్యయాన్ని తగ్గించడంపై అధునాతనపరిశోధన చేస్తున్నట్లు చెప్పారు.

# బీసీ ఉద్యమానికి అండగా... వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని చూస్తున్నది.నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది.రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది.సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది.ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి.బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి.గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది.దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉత్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.




# రూ.100 కోట్ల భూమి కబ్జా..

## సర్కార్ భూమిపై కన్నేసిన 'కన్నింగ్ బ్రదర్స్'

**హైదరాబాద్ పెన్ పవర్:**
హైదరాబాద్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులు సృష్టించారు. రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా.. టీడీఆర్ రూపంలో రూ.20 కోట్ల నష్టపరిహారం కూడా పొందారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలోని ఖాజాగూడ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులను సృష్టించి.. ఏకంగా రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా నష్టపరిహారం కింద టీడీఆర్ (బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు) కూడా పొందిన భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ భూ ఆక్రమణ కుట్ర ఖాజాగూడలోని సర్వే నంబర్ 25, 27 లను కేంద్రంగా జరిగింది. సర్వే నం. 25లో సిరిగాని మల్లయ్యకు చెందిన 2.23 ఎకరాల (103 గుంటలు) పట్టా భూమిని 1990లో కర్ణకోట చంద్రమ్మ కొనుగోలు చేశారు. 2000 సంవత్సరంలో చంద్రమ్మ, ఆమె కుమారులు గోపాల్, శంకర్, అనంతరాజు ఆ స్థలాన్ని ఒక స్థిరాస్తి సంస్థకు విక్రయించారు.అయితే.. ఆ స్థలానికి పక్కనే ఉన్న సర్వే నం. 27లో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కర్ణకోట సోదరులు, తాము విక్రయించిన భూమి పరిమాణానికి సరిసమానంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తమ పేరుతో ఉన్నట్టుగా నకిలీ రికార్డులు సృష్టించారు. ఆ నకిలీ రికార్డులను ఉపయోగించి 2006లో ఆ స్థలాన్ని పీపీఆర్ యాదవ్, పీవీ రమణ యాదవ్, పీఎన్‌వీ వంశీధర్, ఎస్‌వీ సంజీవ రెడ్డిలకు విక్రయించారు. ఆ తర్వాత అందులోని కొంత భాగాన్ని (51 గుంటలు) వంశీధర్, సంజీవరెడ్డిల నుంచి తిరిగి ఆ ముగ్గురు సోదరులు కొనుగోలు చేశారు.
ఆక్రమణదారుల దుశ్చర్య ఇక్కడితో ఆగలేదు. ఖాజాగూడ చెరువు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు అభివృద్ధి చేసిన 100 అడుగుల లింకు రోడ్డు ఈ ప్రభుత్వ భూమి మీదుగా వెళ్లింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా తీసుకుని కర్ణకోట సోదరులు తమ ఆధీనంలో ఉన్నట్లు సృష్టించిన ఈ ప్రభుత్వ భూమికి నష్టపరిహారం డిమాండ్ చేశారు. బల్దియా (జీహెచ్ఎంసీ) అధికారులు లింకు డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే వారికి అనుకూలంగా వ్యవహరించి 2,611 గజాల స్థలానికి దాదాపు రూ. 20 కోట్ల విలువైన టీడీఆర్‌ను మంజూరు చేశారు. రోడ్డు కోసం ఇచ్చిన భూమి మినహా, సర్వే నం. 27లో ఇంకా సుమారు 30 గుంటల ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఆక్రమణదారులు 2021లో ఈ భూమిని బ్లూ ఐరిష్ అనే సంస్థకు అప్పగించి అభివృద్ధి ఒప్పందం చేసుకున్నారు. తాజాగా ఈ నెల 1వ తేదీన కర్ణకోట సోదరులు, బ్లూ ఐరిష్ సంస్థ తిరిగి ఈ స్థలాన్ని బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించాయి. ఆ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వెంటనే రేకులతో కంచె ఏర్పాటు చేసి లోపల గదులు కూడా నిర్మించి పూర్తిస్థాయి కబ్జాకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ అక్రమాలపై ప్రభుత్వం, సంబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రభుత్వ బడి

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల రాష్ట్రంలోనే తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటోంది. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలతో ఈ పాఠశాల అంతర్జాతీయ స్థాయిని తలపిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఇక్కడ చేరడం విశేషం.తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల నిలుస్తోంది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ ' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాల నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో పూర్తిస్థాయి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తూ ఇంటర్నేషనల్ స్కూల్‌ను తలపిస్తోంది.ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను టీపీఎస్‌లుగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల, మంచాల పాఠశాలలను. నాగర్‌కర్నూల్ జిల్లాలో వంగూరు, పోల్కమ్‌పల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు. ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమోక్రటిక్ ఫోరమ్ (ఎస్‌డీఎఫ్) నుంచి దాదాపు రూ.3 కోట్లు విరాళంగా అందగా.. ఆ నిధులతో దాదాపు ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి.తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు సెమీ రెసిడెన్షియల్ తరహాలో పనిచేస్తాయి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. నర్సరీలో చేరిన విద్యార్థులు పదో తరగతి లేదా ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఇతర గ్రామాల విద్యార్థుల కోసం బస్సులు, నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇస్తారు. సైన్స్, గణితం, ఆంగ్ల ల్యాబ్‌లు, అంతర్జాతీయ స్థాయి పాఠశాలల్లో ఉండే అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తున్నారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ప్రత్యేక క్రీడా స్థలం ఏర్పాటు చేశారు.గత ఏడాది వరకు కేవలం 760 మంది విద్యార్థులు ఉన్న ఈ ప్రాంగణంలో.. టీపీఎస్ ప్రకటన ప్రభావంతో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య దాదాపు 1,600కి పెరిగింది. కొత్తగా చేరిన వారిలో 80 శాతానికి పైగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారే కావడం విశేషం. సుమారు 80 మంది ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కూడా ఇక్కడే చేరారు. ప్రస్తుతం మూడు బస్సులు కొనుగోలు చేయగా.. మరికొన్ని సమకూర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.టీపీఎస్‌లను తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌కు ద అప్పగించగా.. కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆరుట్ల పాఠశాలకు రూ.9.86 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు. ఉపాధి హామీ పథకం కింద కేవలం రూ.కోటి మాత్రమే విడుదలైంది. ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేస్తే డైనింగ్ హాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేయవచ్చని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరుతున్నారు. మిగిలిన మూడు పైలట్ పాఠశాలల నిర్మాణానికి కూడా ఆర్కిటెక్ట్‌లు డిజైన్లు రూపొందిస్తున్నారు.

# ఒక్కో షాపుకు 400 దరఖాస్తులు

**100 దుకాణాలకు 8110 దరఖాస్తులు**



**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుదారులు పోటెత్తడంతో ఎక్సైజ్ శాఖకు ఊహించని ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం రెండు వేల ఆరు వందల ఇరవై మద్యం దుకాణాల కోసం 89,344 దరఖాస్తులు అందినట్లు అధికారులు ఆదివారం నాడు అధికారికంగా ప్రకటించారు. నిజానికి.. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నాటికే ముగియాల్సి ఉంది.ఆఖరు రోజున బీసీ రిజర్వేషన్ల కోసం ఓబిసి జేఏసీ బంద్‌కు పిలుపునివ్వడంతో.. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గడువును పొడిగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంలో కూడా చివరి రోజున దాదాపు యాభై వేల దరఖాస్తులు వచ్చిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్.. దరఖాస్తు గడువును ఈ నెల అక్టోబర్ 23వ తేదీ వరకు పెంచుతున్నట్లు తెలియజేశారు. మద్యం దుకాణాల నిర్వాహకుల ఎంపిక ఈ నెల అక్టోబర్ 27వ తేదీన లాటరీ పద్ధతిలో జరుగుతుందని అధికారులు వెల్లడించారు.ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలోని మద్యం దుకాణాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది. నగరంలోని ఆరు వందల పదిహేను దుకాణాల కోసం ఏకంగా ముప్పై ఒక్క వేల ఐదు వందల ముప్పై నాలుగు దరఖాస్తులు వచ్చాయి. శంషాబాద్ డివిజన్‌లో 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు, సరూర్ నగర్ డివిజన్‌లో 134 దుకాణాలకు ఏడు వేల ఐదు వందల తొంభై ఐదు దరఖాస్తులు అందాయి. ఇక ఖమ్మం, నల్గొండ, సంగారెడ్డి వంటి జిల్లా డివిజన్లలో కూడా ప్రతి దుకాణానికి సగటున ఇరవై ఐదు నుండి నలభై వరకు దరఖాస్తులు రావడం, ఈ వ్యాపారంలో ఉన్న అపారమైన లాభదాయకతను స్పష్టం చేస్తోంది. ఈ భారీ సంఖ్యలో అందిన దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రుసుముల రూపంలో వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

# గోదావరిలో శ్రీశైలం మృతదేహం లభ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**పండగ పూట విషాదం నెలకొంది. కోటపల్లి మండలం ఆల్గాం గ్రామానికి చెందిన దాగామ శ్రీశైలం (25) నదిలో గల్లంతైన ఘటన విషాదాంతం ముగిసింది. సోమవారం గల్లంతైన శ్రీశైలం మృతదేహం మంగళవారం ఉదయం అర్జునగుట్ట సమీప గోదావరిలో తేలియాడుతుంటే గుర్తించారు. పోలీసులు, గజ ఈతగాళ్ల సమక్షంలో మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. ...

## మైనారిటీ విద్యార్థి మృతిపై విచారణ

**కరీంనగర్ పెన్ పవర్:**
కరీంనగర్ సమీపంలోని ముగ్దుంపూర్ మైనారిటీ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న నదిముద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కళాశాల పక్కనే రాజీవ్ రహదారిపై లారీ ఢీ కొట్టడంతో విద్యార్థి నదీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ అంశంపై మైనారిటీ గురుకుల హెడ్ ఆఫీస్ హైదరాబాద్ నుంచి జిల్లా ఇన్చార్జి మహమ్మద్ సుభాన్ మంగళవారం మైనారిటీ గురుకులాన్ని సందర్శించారు. ఘటనకు జరిగిన అంశాలపై అరా తీసి, ఉద్యోగులతో, సిబ్బందితో, పిల్లలతో మాట్లాడి, వివరాలను నోట్ చేసుకున్నారు. విచారణకు వచ్చిన అధికారి సుబహాన్ ను ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆదేశాల మేరకు ఎంఐఎం నేత, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, ఖాజా మజాహారొద్దీన్ లు కలిసి కళాశాలలో నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు. మృతుడి కుటుంబానికి శాఖ పరంగా, ఉద్యోగుల తరపున ఆర్థిక సాయం అందించేలా కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి కి విజ్ఞప్తి చేశారు.

# కొండగట్టులో ఈవో శ్రీకాంత్ రావు వినూత్న ఆలోచన

**గర్భగుడి ముఖద్వారం వద్ద స్ప్రింక్లర్స్ ఏర్పాటు**

**జగిత్యాల:పెన్ పవర్:**ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈవో శ్రీకాంత్ రావు వినూత్న ఆలోచనతో భక్తులను ఆకట్టుకుంటున్నారు. భక్తుల పాదాలు స్వచ్ఛంగా ఉండేలా గర్భగుడి ముఖద్వారం వద్ద స్ప్రింక్లర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పైప్ లైన్కు అనుసంధానించిన ఈ స్ప్రింక్లర్స్ ద్వారా గర్భగుడి ప్రవేశ ద్వారం వద్ద స్వయంచాలకంగా నీరు పిచికారీ అవుతుంది. దీని వల్ల భక్తులు గర్భగుడిలో అడుగుపెట్టే ముందు పాదాలు శుభ్రం అవుతూ, ఆలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంటుంది. ఈ వినూత్న ఆలోచన ఆలయ శుచిత, భక్తుల సౌకర్యం పరిరక్షణలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని సిబ్బంది తెలిపారు. భక్తులు కూడా ఈ ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, "భక్తుల సౌకర్యం కోసం మంచి ఆలోచన చేపట్టిన ఈవో అభినందిస్తున్నారు.

## నల్గొండ జిల్లా కేంద్రంలో పోలీసు అమం:

**హైదరాబాద్ పెన్ పవర్:**నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్పరేడ్ గ్రౌండ్లో.. 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం' ఘనంగా జరిగింది. ప్రజా సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ లకు.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పి శరత్ చంద్ర పవార్ లు.. ఘనంగా నివాళులు అర్పించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద సాయుధ చైనా సైనికులు భారత భూభాగంలోకి చొచ్చుకొచ్చి దాడి చేశారు. ఈ దాడిలో గస్తీ కాస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (%జవాఖీ%)కి చెందిన పది మంది పోలీసులు వీరోచితంగా పోరాడి అమరులయ్యారు. ఈ త్యాగాన్ని స్మరించుకోవడానికి, భారతదేశంలోని అన్ని పోలీసు దళాలు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ని పోలీసు సంస్మరణ దినోత్సవంగా పాటిస్తాయి.

# మరో ఉప ఎన్నికల వేడి

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంది. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు చేరడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్ అనర్హత వేటుపై విచారణ జరుగుతుండగా,, ఈ నిర్ణయం కొత్త వివాదాలకు తెరలేపింది. ఇది ఖైరతాబాద్‌లో మరో ఉప ఎన్నికకు సంకేతమా? అనే చర్చ మ్నొదలైంది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉప ఎన్నిక జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా.. నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు గడగడపకు వెళుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ 40 మంది అగ్ర నాయకులతో కూడిన ఈ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు ఉన్నారు. సీనియర్ నేతలైన జానారెడ్డి, రేణుకా చౌదరి, సంపత్ కుమార్, రాములు నాయక్, అంజన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి, వీ. హన్మంతరావు,




అజారుద్దీన్, విజయశాంతి, బాబా ఫసీయద్దీన్ వంటి ప్రముఖులకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఈ బృందం జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయనుంది. అయితే ఈ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఒక పేరు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దానం నాగేందర్ పేరును కూడా కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించడం చర్చనీయాశంగా మారింది. దానం నాగేందర్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి.. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ సికింద్రాబాద్ నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ చేపట్టారు. బీఆర్ఎస్ ఈ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తోంది. తాజాగా దానం నాగేందర్ పేరును స్టార్ క్యాంపెయినర్‌గా చేర్చడం ద్వారా 'ఫిరాయింపుల వివాదం' మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నిర్ణయం ద్వారా దానం నాగేందర్ అనర్హత వేటుకు గురైతే.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి మరో ఉప ఎన్నికకు కూడా కాంగ్రెస్ సిద్ధమేనని పరోక్షంగా హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ ఉప ఎన్నిక ప్రచారంలో దానం నాగేందర్ పాత్ర.. ఫిరాయింపుల అంశాన్ని మరింత వేడెక్కించే అవకాశం ఉంది

# హైదరాబాద్‌లో మారుతున్న ఐటీ స్వరూపం

**హైదరాబాద్ పెన్ పవర్:**

హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో స్వర్ణయుగం ముగిసి, ఒత్తిడి పెరిగింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, కృత్రిమ మేధస్సు రాకతో ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి ఏర్పడ్డాయి. టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఖర్చులను తగ్గించుకోవడానికి.. ఏఐ లో పెట్టుబడులు పెంచడానికి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోనిదే ఉద్యోగ భద్రత కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. హైదరాబాద్ నగరంలోని ఐటీ ఉద్యోగుల జీవితం ఒక సుస్థిర స్వర్ణయుగంలా ఉండేది. వారానికి ఐదు రోజులు మాత్రమే పని.. భారీ వేతనాలు.. తరచూ బోనస్‌లు, వేతన పెరుగుదల వంటి అద్భుత అవకాశాలు ఉండేవి. కంపెనీలు మారితే చాలు, జీతాలు ఆకాశాన్ని తాకేవి. వివాహ సంబంధాల కోసం ఐటీ ఉద్యోగుల వెనుక క్యూ కట్టేవారు. కానీ.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. మారుతున్న ఆర్థిక పరిస్థితులు , సాంకేతిక సేవలకు తగ్గిన గిరాకీ కారణంగా, హైదరాబాద్ ఐటీ పరిశ్రమ కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి వంటి సవాళ్లు ఉద్యోగులలో భయాన్ని పెంచుతున్నాయి. కోర్ ఇంజనీరింగ్ విభాగాలలో డిమాండ్ తగ్గడంతో.. బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో సాఫ్ట్‌వేర్ రంగం వైపు మళ్లుతున్నారు. నైపుణ్యాలు లేకపోయినా, కోర్సులు చదివే వారి సంఖ్య పెరుగుతున్నా.. అందుకు తగ్గ ఉద్యోగాలు మార్కెట్‌లో లేకపోవడంతో హైదరాబాద్‌లో నిరుద్యోగం పెరిగి, యువతలో నిరాశ ఆవహిస్తోంది. సాంప్రదాయకంగా హైదరాబాద్ స్థిరమైన ఉద్యోగాలకు కేంద్రంగా ఉండేది. కానీ.. ప్రస్తుత అనిశ్చిత వాతావరణం ఉద్యోగుల భద్రతను ప్రశ్నిస్తుందనే చెప్పాలి. ఎంతో మంది బిక్కుబిక్కుబంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు పెద్ద సవాలుగా కృత్రిమ మేధస్సు మారుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఏఐ రాకతో, మానవ శ్రమతో చేసే పనులు ఆటోమేషన్‌కు గురవుతున్నాయి. దీనివల్ల నైపుణ్యం లేనివారు.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమను తాము అప్ డేట్ చేసుకోని ఎంతటి అనుభవం ఉన్న ఉద్యోగి అయినా ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోంది. దేశంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థల్లో ఒకటైన టీసీఎస్ సైతం, ఆటోమేషన్ యుగానికి మారలేని ఉద్యోగులను వెనక్కి పంపిస్తోంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు అయిన గూగుల్ వంటివి కూడా ఖర్చులు తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించడం అనేది, తమ పెట్టుబడులను కృత్రిమ మేధస్సు వంటి అత్యంత కీలకంగా భావించే రంగాలకు తరలించడానికి చేపట్టిన వ్యూహాత్మక పునర్నిర్మాణంగా చెప్పుకోవచ్చు. డేటా విశ్లేషణ, పాత ప్లాట్‌ఫామ్ డిజైన్ వంటి సాంప్రదాయ ఉద్యోగాలు వేగంగా ఆటోమేషన్ అవుతున్నాయి. కాబట్టి.. ప్రస్తుతం ఉద్యోగులు నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

## తాటికొండ రాజయ్య వాఖ్యలకు స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య వాఖ్యలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందించారు. నాయిని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ?ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో వ్యవస్థలో గౌరవం లేకుండా,అభద్రత భావాన్ని కలిగించేలా చేశారు. ప్రమోద్ అనే కానిస్టేబుల్ మృతి పట్ల రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో దళిత బిడ్డ అయినా నిన్ను మంత్రి వర్గం నుండి తొలగిస్తే స్పందించిన దాఖలాలు లేవు. ప్రజలకు సుబిష్ట పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనీస డిపాజిట్ తెచ్చుకోలేరు అని ఎద్దేవా చేశారు.

## జడ్పీటీసీ దారుణ హత్య

**హైదరాబాద్ పెన్ పవర్:**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండల జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు దారుణ హత్యకు గురయ్యారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం పెదపేట వద్ద ఈ హత్య జరిగింది. భూ వివాదం నేపథ్యంలో జడ్పీటీసీపై కొందరు కత్తులతో దాడిచేసి హతమార్చినట్లు తెలుస్తోంది. రోలుగుంట మండలం చటర్జీపురం వద్ద నూకరాజుకు పది ఎకరాల పొలం ఉంది. భూమికి సంబంధించిన పట్టా ఆయన పేరు మీదే ఉంది. అయితే ఆ భూమిని గిరిజనులు సాగు చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూమి విషయంలో గిరిజనులకు, నూకరాజుకి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గతంలో నూకరాజు మీద గిరిజనులు దాడి చేశారు. ఈ క్రమంలో నూకరాజు తన భూముల వద్దకు వెళ్లడంతో మరోసారి గిరిజనులతో వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం ఆయన హత్యకు గురయ్యారు. కొయ్యూరు జెడ్పీటీసీ వార నూకరాజు కుటుంబాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పరామర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. అందుకే చిన్న చిన్న వివాదాలు నడుమ హత్యలకు దారి తీసే పరిస్థితులు వస్తున్నాయని.. రెండు వర్గాల మధ్య భూ తగాదా విషయంలో రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం చేసిందన్నారు. దీనిపై రెండు వర్గాలపై బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారని.. ఈ కారణంగానే హత్య జరిగిందన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ కండువాలతో హుస్సేన్ నామినేషన్

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటర్ అఫ్ ఎట్రాక్షన్ గా హుస్సేన్ మారాడు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కండువా లతో నామినేషన్ వేసాడు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లను ఓడించాలని జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, , కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని హుస్సేన్ ఆరోపించాడు.

## ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**కానిస్టేబుల్ ప్రమోద్ ను హతమార్చిన రియాజ్ ను పట్టు కోవడంలో పోలీసులకు సహకరించి గాయపడ్డ ఆసీఫ్ కు పోలీసులు 50 వేల రివార్డు ప్రకటించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటిరూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన విషయం తెలిసిందే. అయన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించారు. డీజీపీ మాట్లాడుతూ రియాజ్ ఎన్ కౌంటర్ పై కేసు విచారణలో ఉంది. వివరాలు వెల్లడించలేమని అన్నారు. తెలంగాణలో ఇంకా 65 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారంతా జన జీవన స్రవంతి లోకి రావాలని అన్నారు.

## మల్లారెడ్డిని మించిపోయిన కోడలు

**హైదరాబాద్ పెన్ పవర్:**వెనుకటి కాలంలో రాజకీయ నాయకుల వారసులు అంతగా కనిపించేవారు కాదు. ఒక నాయకుడు తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా ముగిస్తే వారసులు తెర పైకి వచ్చేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారి పోయింది. రాజకీయ నాయకులు రాజకీయాన్ని ఒక వారసత్వ వ్యవస్థగా మార్చుతున్నారు. దీంతో నాయకులు ఉండగానే.. వారి వారసులు తెరపైకి వస్తున్నారు. రాజకీయాలను చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో కుటుంబ పార్టీలు అధికంగా ఉండడం వల్ల రాజకీయం అనేది వారసత్వంగా మారిపోయింది. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీలో కూడా కుటుంబ వ్యవస్థ కొనసాగుతూ విశేషం.తెలుగు నాట కుటుంబ పార్టీలు అధికంగా ఉన్నాయని చెప్పుకున్నాం కదా.. ఆ కుటుంబ పార్టీలలో తామరతంపరగా నాయకులు వస్తూనే ఉన్నారు. కొంతమంది రాజకీయాలలో ఉండగానే.. మిగతా వారు తమ బెర్త్ కన్ఫాం చేసుకుంటున్నారు. అంతేకాదు రకరకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఆ పని మాజీ మంత్రి మల్లా రెడ్డి కోడలు ప్రీతి రెడ్డి చేస్తున్నారు.ప్రీతి రెడ్డి ఉన్నత విద్యా వంతురాలు. మల్లా రెడ్డి ఏర్పాటుచేసిన విద్యాసంస్థలను ఆమె పర్యవేక్షిస్తున్నారు.. విద్యా సంస్థలను పర్య వేక్షిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమె యాక్టివ్ గా ఉంటారు. తనకు సంబంధించిన అన్ని విషయాలను అందులో పంచుకుంటారు. తాజాగా ప్రీతి రెడ్డి కి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ వీడియోలో ప్రీతి రెడ్డి తన స్థాయిని మర్చి పోయారు. సరదాగా నృత్యాలు చేశారు. మల్లా రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులతో ఉత్సాహంగా డ్యాన్సులు వేశారు. ఆమె డాన్సులు వేస్తున్న దృశ్యాలను మల్లా రెడ్డి ఆసక్తిగా గమనించారు. తన కోడలు తనను మించిపోయిందని ముసి ముసి నవ్వులు నవ్వారు.ప్రీతి రెడ్డి కేవలం విద్యాసంస్థల పర్యవేక్షకురాలు మాత్రమే కాదు%ౌ% సామాజిక మాధ్యమాలలో చురుకుగా ఉంటారు. అంతకుమించి రాజకీయాలలో కూడా ప్రవేశించేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆ మధ్య ఆమె భారతీయ జనతా పార్టీ లో చేరుతారని ప్రచారం జరిగింది. అంతే కాదు బోనాల పండగ సందర్భంగా ఆమె పేరుతో ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటయ్యాయి..ఓ కార్య కర్త ఇంటికి ఆమె భోజనానికి వెళ్ళారు. ఆ సమయంలో బండి సంజయ్ కూడా అక్కడికి వచ్చారని ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత ఆమె బీజేపీ లో చేరతారని ప్రచారం జరిగినప్పటికీ..అది ప్రచారం మాదిరిగానే మిగిలి పోయింది.

## ఏం గొప్పరా నువ్వు.. అరేయ్ ఏఎస్పీ రోహిత్ పై జేసీ మండిపాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**తాడిపత్రి:పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఏఎస్పీ రోహిత్ చౌదరీ పై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేసారు. పోలీస్ ఐతే ఏంటీ..? నీకుండే రివాల్వర్ నాకున్నాయ్.. లైసెన్స్ గన్ అంటే టు కిల్. ఎస్పీ లేకపోతే నీ ఇంట్లోకి దూరేవాళ్లం.. జాగ్రత్తగా ఉండని హెచ్చరించారు. రోహిత్ కు చదువు మాత్రమే ఉంది.. బుద్ధి, జ్ఞానం లేదు. నీలాంటి వరెస్ట్ ఫెలోని నా జీవితంలో చూడలేదు.. త్వరలోనే ఏఎస్పీని మళ్లీ యూపీకి పంపుతాం. ఎస్ ఎట్లా పాస్ అయ్యావ్.. యూపీ వాళ్లకు అసలే బుద్ధి ఉండదని మండిపడ్డారు.


## పురమిత్ర యాప్ ను సద్వినియోగం చేసుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:**పురమిత్ర యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ తెలియజేశారు. మంగళవారం

నాడు బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో మెప్మా సిబ్బంది, సానిటరీ మేస్త్రీలు, సచివాలయ సిబ్బందికి ఈ యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని ప్రజల సౌకర్యార్థం ఈ యాప్ ను ప్రతి

ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్ ను నిర్వహిస్తుందని పురమిత్ర యాప్ లో చెల్లింపులు వివిధ రకాలైన ఫిర్యాదుల కొరకు ఈ అప్ ను ఉపయోగించుకోవాలని ఆయన సందర్భంగా తెలియజేశారు.

# సీఎంగా ఆయనకే మద్దతు కానీ...స్థానిక ఎన్నికల్లో మాత్రం..




**హైదరాబాద్ పెన్ పవర్:**బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్ గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఏప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటముల విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు..పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ.. నవీన్ యాదవ్ గతంలో పోటీ చేసి రెండుసార్లు ఓడిపోయిన నేపథ్యంలో సానుభూతి, సామాజిక సేవా కార్యక్రమాల వల్ల ఆయనను ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో కులాలతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమయ్యారు. అనేక కార్యక్రమాలు చేపట్టారు.. వాస్తవానికి నవీన్ యాదవ్ కాకుండా మరొకరు గనుక పోటీలో ఉండి ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఓడిపోయేదని.. కేవలం ఆయన వ్యక్తిగత చరిష్మా వల్ల మాత్రమే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు. స్థూలంగా నవీన్ యాదవ్ ఈ నియోజకవర్గంలో 30 నుంచి 36,000 వరకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలున్నట్టు ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ సర్వేలో తేలింది.

# కవిత గేమ్ ప్లాన్ ...

**హైహైదరాబాద్ పెన్ పవర్:**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు రోడ్ల మీదికి వచ్చాయి. తెలంగాణ మొత్తాన్ని శనివారం బందుపెట్టాయి. పెట్రోల్ బంకులు ఓపెన్ చేసిన సరే రాజకీయ పార్టీలు ఊరుకోలేదు. రాళ్లతో, కర్రలతో దాడులు చేశాయి. కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే కమ్యూనిస్టుల వరకు అందరు నాయకులు రోడ్లమీదకి వచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గులాబీ పార్టీ, కాంగ్రెస్, కమలం పార్టీ నాయకులు కొన్ని ప్రాంతాలలో పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పరస్పరం కొట్టుకున్నారు. బీసీ బంద్ కార్యక్రమాన్ని తమ రాజకీయ ఉనికి కోసం ఉపయోగించుకున్నారు.ఊరందరిది ఒక దారి అయితే.. తనది మరొక దారి అన్నట్టుగా.. బీసీ బంద్ కార్యక్రమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత సరి కొత్త స్కెచ్ అమలు చేశారు. బీసీ బందులో జాగృతి కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. కేంద్రానికి, రాష్ట్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం కూడా చేశారు.జాగృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో కవిత వేసిన మాస్టర్ ప్లాన్ వర్కౌట్ అయింది. ఎందుకంటే ఆ ఆందోళనలలో కల్వకుంట్ల కవిత పెద్ద కుమారుడు ఆదిత్య రావు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని స్పష్టం చేయకముందే కొడుకును రంగంలోకి దించడం విశేషం. ఆదిత్య రావు విదేశాలలో చదువుకున్నాడు. ఇటీవల ఇండియాకు వచ్చాడు. ఆమధ్య కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్ళినప్పుడు కుటుంబానికి అండగా ఉన్నాడు. పలుమార్లు ఢిల్లీకి వెళ్లి తల్లిని పరామర్శించి వచ్చాడు. ఇప్పుడు ఏకంగా తల్లికి తోడుగా రోడ్డుమీదికి వచ్చాడు. తల్లి రాజకీయ పార్టీని ఏర్పాటు చేయకపోయినప్పటికీ.. తన వంతు బాధ్యతగా జాగృతి సంస్థ తరపున ఆందోళనలో పాల్గొన్నాడు. వాస్తవానికి జాగృతి కొంతకాలంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ లేదా సచివాలయంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది.